Regd. No. H 18 ఏడిప్రతి 0–30 పై. 7–11–69 శుక్రవారం

లారీలు, కార్లు, ఆయిల్ ఇంజను
బ్లాకులు, హెడ్లు రిపేర్లకు –
SURFACING
మొదలగువానికి:
భవాని ఎలక్ట్రిక్ మెకానికల్
ఇండస్ట్రియల్ వర్క్సు
(వినాయక సినిమా కాంపౌండులో)
ట్రంకురోడ్డు – నెల్లూరు
ఫోను: 459.

# జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు
సంపుటి 41 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 45

నెల్లూరు శ్రీ లీలామహల్ లో
7-11-69 శుక్రవారంనుండి
HUNTER OF THE
UNKNOWN
హంటర్
ఆఫ్ ది
అన్‌నోన్
గొప్ప గూఢచారి కలర్‌చిత్రం

## అది కాంగ్రెస్–ఇది రాంగిస్!

శ్రీ దుర్భా రామమూర్తి ఎం. ఎ.

★★★

గాంధీ కాంగ్రెస్ పటేల్ కాంగ్రెస్
నెహ్రూకాంగ్రెస్ లాల్‌బహదుర్ కాంగ్రెస్
మీచేతుల్లో
చిలక పేలికలై
చిల్లపెంకలై
ముక్కలుదిందిన చిన్నరై
చిరిగింది–చిగిరింది —
ఢిల్లీనాయకులారా
పదవులకై ప్యాకులాడి
ముఠాలు కూడగట్టికొని
మఠాలు గట్టుకొని
అధికారపదాకాశంలో
విహరించే నాయక విహంగములారా!
ఎవరిది కాంగ్రెస్?
అమ్మదికాదు అప్పదికాదు
ప్రజలది —
తమ త్యాగంతో తమ రక్తంతో
లాఠీదెబ్బకు తుపాకిగుండుకు
వెరవక
సత్యం విడువక
అహింస వదలక
రాజమార్గమున ఐరావతమై
నడిచింది స్వరాజ్యం తెచ్చింది!
ప్రపంచమంతా
హర్షించింది
నాటికి నేటికి
గాంధీ మార్గము
ప్రపంచశాంతికి శరణ్యమ్మని
చాటింది!
ఆ కాంగ్రెస్ ఈ కాంగ్రెస్
అది మహోన్నతి
ఇది అధోగతి
అది శ్రేష్ఠము
ఇది నికృష్టము
అది గగనసింధువు
ఇది మురికిగుంట
అందున్నది త్యాగశీలురు
ఇందున్నది స్వార్థపీశితులు
అందున్నది రాజకీయవేత్తలు
ఇందున్నది బూజావట్టిన బిత్తులు
దేశగౌరవ ప్రతిమలు
మసిపూసిన నాయకప్రవరులు
అసమర్థుల–అల్పుల–దురహంకారులు
మిమ్ము
క్షమించదు దేశం
క్షమించరు ప్రజలు
మీరు
రగిల్చిన మంటలో
మీరే
ఆహుతియౌతారు
ఈ విషవృక్షము
పండించిన విషఫలములు
మీరే తింటారు!
కావాలె–రావాలె
ప్రజాహృదయంలో నవచైతన్యం
నవనాయక బృందం
పరువు ప్రతిష్ఠలు పాటించే పాలకులు
భారతహృదయం తెలిసిన మేధావులు!
పురాతన భారతదేశం
మహర్షులుదయించిన దేశం
మహాత్ముడుగాంధి వీరసుభాష్
ఘనశిరోమణులకు
మాతృభూమియై
ప్రపంచ ఖ్యాతివహించిన భారతదేశం
అమరంబై
అమలంబై
అభ్యుదయపథమ్మున నడిచేరోజులు
వస్తాయి!

---



నాణ్యతకు
మన్నికకు
వ్రాతసుఖమునకు
అరుణా
పెనాలనే వాడండి.
పెన్ కార్నర్. నెల్లూరు.

# రాష్ట్రంలోనూ పోటీకాంగ్రెస్?

## తెలంగాణా కాంగ్రెస్‌వాదులను దువ్వడం సంజీవరెడ్డిగారికి అవసరం కావచ్చు

### శ్రీ సంజీవరెడ్డికి కాంగ్రెస్ కార్యవర్గంలో సభ్యత్వం

[మా హైదరాబాదు విలేఖరి]

రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ నాయకత్వం సమస్యను గూర్చి జూలై 6 నాటి పార్టీ తీర్మానందృష్ట్యా నిర్ణయించేటందుకై పార్టీ సమావేశం జరిపించమని ఆదేశిస్తూ కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీబోర్డు చేసిన తీర్మానంపట్ల బ్రహ్మానందరెడ్డిగారి వైఖరి ఎలావుంటుందో, దాని గతి ఏమవుతుందో సిండికేటు నాయకులకు తెలియనిదికాదు.

గతంలో, పార్లమెంటరీబోర్డు సభ్యులు వాస్తవికంగా వుండాలని బ్రహ్మానందరెడ్డి గారు చేసిన వ్యాఖ్యలోనే చారవలంబించబోయే వైఖరి ఇమిడివుంది. ఆయన పేర్కొన్న వాస్తవాలు ఇవి: పార్లమెంటరీ బోర్డు సమావేశాన్ని ప్రధానితోసహా సగానికి సగం సభ్యులు బహిష్కరించారు. రెండవది తను ప్రధానివర్గానికి చెందిన వారు.

ఇలాంటి పరిస్థితిలో నిజలింగప్ప కాంగ్రెస్ ఏ తీర్మానంచేసినా బ్రహ్మానందరెడ్డి గారు ఖాతరుచేస్తారనుకోవడం పొరబాటు.

మామూలు కార్యక్రమం ప్రకారం జరగవలసినప్పుడే పార్టీ సమావేశం జరుగుతుంది, ఎవరికైనా అనుమానాలు వుంటే తీర్చుకొనవచ్చునని కూడా బ్రహ్మానంద రెడ్డిగారు స్పష్టంచేశారు.

ఆరుమాసాలైనా, నూరుమాసాలైనా ఇప్పట్లో బ్రహ్మానందరెడ్డిగారికి స్థానభ్రష్టత్వం కలిగించడం ఎవరికీ శక్యంకానిపని. అసలు ప్రకాశం పంతులుగారు 1947 లో ఉమ్మడి మద్రాసు ముఖ్యమంత్రి పదవినుంచి వైదొలగవలసి వచ్చినప్పటినుంచే, మద్రాసులోకాని, ఆంధ్రలోకాని అధికారంలోనున్న ముఖ్యమంత్రిని తొలగించడం అసాధ్యమైపోయింది. రాజాజీ, సంజీవయ్యగారివంటి మినహాయింపులు లేకపోలేదు. అతే వారు ముఖ్యమంత్రులైన పరిస్థితులు వేరు; వ్యక్తులుకూడా వేరు.

ఈ విషయం సంజీవరెడ్డిగారికికూడా బాగా తెలుసు. అనా సంజీవరెడ్డిగారు ఇటీవల ఢిల్లీవెళ్తూ ఇక్కడికి వచ్చినప్పుడు కొంత రాజకీయం చేయకపోలేదు. మద్యపాన నిషేధాన్ని తొలగించినందుకు, రాయలసీమబోర్డు పేర ఒక సంస్థను వెలయింపచేసి రాయలసీమ ప్రజలకు పనిపూని మారేడు కాయను చూపుతున్నందుకు బహిరంగంగా విమర్శించి, రాష్ట్ర రాజకీయాల్లో పట్టీ ప్రవేశిస్తున్నామని ఇటు బ్రహ్మానందరెడ్డిగారికి చాటిస్తూ, ఇటు తమ అనుచర వర్గానికి ప్రోత్సాహమూ ఇచ్చారు.

మద్యపాన నిషేధం కేవలం ప్రభుత్వం తానుగా ప్రవేశపెట్టిన సంస్కరణకాదని, ప్రజలు అందుకై ఆందోళనచేసి సాధించు




ఇక బహిరంగ పోరాటమేనా?

ఉన్నట్టుందని సంజీవరెడ్డి చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో అధికసంఖ్యాకులు ఈ నిషేధాన్ని తొలగించాలని కోరారుకదా అంటే, మనపార్టీ సభ్యుల సంగతి తెలియదా, నేను ముఖ్యమంత్రిగా నున్నప్పుడు కూడా వీరలాంటి ప్రయత్నం చేయలేదా, ముఖ్యమంత్రికూడా స్వయంగా తొలగించదలచుకొనకపోతే, పార్టీ సభ్యులు ఏం చేయగలరు? అన్నారు.

నిజలింగప్పగారు నీలం సంజీవరెడ్డి గారిని కాంగ్రెస్ (సిండికేట్) కార్యవర్గం సభ్యుడుగా నియమించడంతాయం.

పార్లమెంటరీబోర్డు తీర్మానాన్ని ఎట్లాగైనా బ్రహ్మానందరెడ్డిగారు ఖాతరు చేయరు. ఆ సంగతి ఆయనపైనకూడా క్రమశిక్షణచర్య తీసుకొనడం, ఈ విధంగా ఆంధ్ర కాంగ్రెస్ పార్టీలోను, ప్రదేశ కాంగ్రెస్‌లోను చీలిక తీసుకొరావడమే సిండికేటు ఉద్దేశం. ఏ విధంగానైనా కేంద్రంలోను రాష్ట్రంలోను పోటీకాంగ్రెస్ సంస్థలు అవతరిస్తాయి. ఆంధ్రలో ఇటు

—కొరవ 7 వ పేజీలో

నెల్లూరుజిల్లా పౌరులకు హెచ్చరిక

ఇమిటేషన్ ప్రకటనలనుచూసి మోసపోకండి

మఫత్‌లాల్ గ్రూపుమిల్సు, మిల్లు
వారలచే అనుమతి పొందిన

అథరైజ్డు టెక్‌స్టయిల్ షోరూము
DWARAKA

నెల్లూరులో చంద్రభవన్ ప్రక్కన ద్వారక ఒక్కటి మాత్రమేనని గ్రహించండి. మీరు ధృవపరచుకోండి. అబద్ధపు ప్రచారములను చూచి మోసపోకండి. ఇచ్చటనే మఫత్‌లాల్‌గ్రూపు 11 మిల్లులలో తయారుకాబడిన అధునాతనమైన సమస్త వస్త్రములు మిల్లు రేట్లకు లభించును.

మావద్ద 85%, 100% టెరినిప్పింగు వచ్చివున్నది.
టెలిఫోన్ : షోరూమ్ 946, హెడాఫీస్ 138, రెసిడెన్సు 145.

Approved Textile Retail Shop DWARAKA

## గాంధీజీ పర్యటన

(5 వ పేజీకొరవ)

హరిజనోద్ధరణ వినియోగముకొరకే వ్యయపరచునట్లు అన్యోన్యశ్రద్ధ వారియందవలయును ...హృదయము పుటకరింపజేయు మాటలకు వ్యవధిలేదు- మనము రక్షించ చేయగల కార్యమునకు మాత్రమే వ్యవధి గలదు. ఉద్యమమునందు విలువ కార్యదీక్షయందు కనపరచవలయును. వ్యతిరేకమును కోరెడి వ్యాపారములు అనవసరము. కార్యభారమును వారిచేతనె కర్మయోగులు కావలసియున్నారు. గాంధీగారి యుద్యమము, ద్రవ్యమును చేకూర్చుటతో పూర్తి కాదు. ఆద్రవ్యమును పర్యాప్త సద్వినియోగ మొనర్చినపుడు ఉద్యమమునకు ఫలమేర్పడును."- అని యీ సంపాదకీయం వ్రాసి వున్నారు (6-1-1934 సంచిక)

ఇంతకూ గాంధీగారు తన ఈ పర్యటనల్లో వసూలు చేసిన నిధులమొత్తం యేవిధంగా వ్యయమైందో (ఎంత సద్వినియోగమైందో, ఎంతదుర్వినియోగమైందో) చరిత్రకారులు తెల్పవల్సినవిషయం. పల్లిపాడులో గాంధీగారు ఎంతో శ్రద్ధవహించి స్వయంగా యిచ్చిన 20 వేలరూపాయలతో అక్కడ వెలసిన ఆశ్రమం వగైరాలు ఇప్పుడే పరిస్థితిలో వున్నది స్థానిక చరిత్ర ఎరిగినవారికి బాగా తెలుసు

ఈ గొడవలు మానేసి నేను గాంధీగారి 1933 నెల్లూరుజిల్లా పర్యటన విశేషాలకు వస్తాం. 30-12-33 తేది వేకువ జామున 4 గంటలకు బిట్రగుంటలో కలకత్తా మెయిలునుండి దిగిన గాంధీ గారు కావలి-అల్లూరు-మోపూరు-గండవరం-ఎల్లాయపాళెం-బుచ్చి-దామరమడుగు-నెల్లూరు- గూడూరు- వెంకటగిరిలో పర్యటించి 31 తేది ఉదయం 8 గంటలకు వెంకటగిరిలో కాల్యాది పానీయాదులలో తిరుపతి వెళ్ళారు.

ఈ ఒకరోజు పర్యటనలో చెప్పుకోదగ్గ విశేషాలు చాలావున్నాయి కాని ముఖ్యంగా రెండు విషయాలు మాత్రమే పాఠకుల దృష్టికి తీసుకోరావాలనుకుంటున్నాను.

హరిజననిధికి ఆంధ్ర జిల్లాలన్నిటికంటే నెల్లూరుజిల్లాఎక్కువవసూలుచేసిగాంధీగారి చేతుల్లో పెట్టిందనే గొప్పలు చెప్పుకోవడం గాని హరిజనోద్ధరణ కార్యక్రమ భాగంగా యీ పర్యటనలో గాంధిగారు స్వయంగా రెండుచోట్ల శంకుస్థాపన చేసిపోయినది 36 సంవత్సరాల తర్వాతకూడా పూర్తిగాకుండా అట్లనేవడి విస్మృతిగర్భంలో కల్సిపోయి వున్న వైనంచూస్తే ఏమనాలి?

31 తేది వుదయం 6 గంటలకు వెంకటగిరి హరిజనపాలెం (కాంపాళెం) లో పూర్వం గ్రామాస్థితి వుండేస్థలంలో హరిజనుల వుపయోగార్థం పౌర గ్రంథాలయ-పఠనమందిరానికి గాంధీజీవేసిన పునాదిరాయిని మూడేళ్ళక్రితం యీ వ్యాసకర్త స్వయంగా చూడనుకూడా చూశాడు. ఇప్పుడా పునాదిరాయీ కనపడ్డంలేదు. గాంధీజీ శంకుస్థాపనచేసిన ఆ పఠన మందిరమూ అంతులేదు.

ఇటీవల కాలంలో కొందరు మంత్రులు ఎలక్షన్ల టైములో మన ప్రాంతాల్లో కొన్ని ప్రాజెక్టులకు పునాదిరాళ్ళువేసి పోగా, అవి ఏళ్ళు పూళ్ళు గడిచినా అడుగు పడకుండా నమాధిరాళ్ళుగా పడి వున్నాయనడం చూస్తున్నాం గాని, గాంధీగారు స్వయంగా వేసివెళ్ళిన యీ పునాదిరాళ్ళన గతి యిట్లే పడుతున్నదాదేది?

ఈ గాంధీ శతజయంతి సందర్భంగా నైనా-పాలకవర్గము గాంధీగారు ప్రతిష్ఠగా పునాదిరాయివేసి వెళ్ళిన యీ పఠనమందిరాన్ని పూర్తి చేయాలనే తలంపు రాకపోవడం మన దౌర్భాగ్యం. కనీసం ఆ శంకుస్థాపన స్మృతికూడా లేకుండా పోవడం శోచనీయం.

ఈ పర్యటనలోనే గండవరం హరిజనవాడలో పాఠశాల శంకుస్థాపన జరిగినట్లున్నది. "ఎందువల్లనో యింతవరకు ఆ కృషి అక్కడే నిలచివుండడం విచారకరం" -అన్నారు కే. పార్థసారథియ్యంగార్ గారు 6-2-1948 జమీన్‌రైతు గాంధీ ప్రత్యేక సంచిక వ్యాసంలో. 1934 'స్వతంత్ర' పత్రికలో గాంధీ పర్యటన రిపోర్టులో గండవరం గూర్చి యీ క్రింది విషయాలు కనపడ్తాయి:

"మహాత్ముడు గండవరంలో నూతనంగా కృష్ణమందిరమును హిందువులందరికీ తెరిచిరి. హరిజనులకుకూడా అందు ప్రవేశంకలదని తెలియజేసిరి. మహాత్ముడు ప్రసాదం గైకొన్నతోడనే 'దేవాలయమున ప్రవేశించుటకు హరిజనులెక్కడ' అని ప్రశ్నించిరి. పరిశుభ్రముగా నుడవులు ధరించిన ఒక హరిజన యువకుడు మాత్రమచ్చటనుండెను. హరిజనులు యీ వుత్సవమున పాల్గొనకుండుటకు కారణము అంతకుముందురాత్రి పోలీసువారు మాలవాడలో సంచరించబడియుండిన దేవాలయప్రవేశపు ప్రకటనలను చించివేసి ఉదయము జరగబోవు దేవాలయప్రవేశమున పాల్గొనకుండా హెచ్చరించిరని చెప్పబడెను.

"తర్వాత మహాత్ముడు బహిరంగసభకు విచ్చేసి అచ్చటచేరియున్న ప్రేక్షకసమూహమునుద్దేశించి-దేవాలయమును ప్రవేశించుటకు హరిజనులు కొన్ని నియమములు పాటించవలెను. వారు మద్యములు త్రాగకూడదు. చచ్చినపశువులు తినకూడదు. నిర్మలమైన జీవనము చేయవలయునని తెలియజేసిరి."

మొత్తానికి గండవరంలో ఏదో గొడవ జరిగినట్లేవుంది. అప్పటి ఈ గండవరం గొడవగూర్చి జ్ఞాపకంగా చెప్పగలిగిన వారలెమ్మా శేషురెడ్డిగారొక్కరున్నారు.

ఈ పర్యటన సందర్భంలోనే మరికొన్ని విశేషాలున్నాయి. ఈ కొరవా వచ్చేవారం.


టెంకాయ పిల్లలు

మంచిరకం టెంకాయపిల్లలు దొరకును.

పి. నరేంద్రనాథ్,
C/o వై. బి. రెడ్డి
ఇందుకూరుపేట.



సనార

ఉత్తమ తరగతి శాఖాహార భోజనశాల

ఇంటికి దూరములో ఇంటిభోజనం
సుఖమయమైన కుర్చీలు
రుచికరమైన ఆహారము
ఆలస్యములేని సేవాసహకారము
రైల్వే స్టేషనుకు ఎదురుగ
మెయిన్‌రోడ్డులోనే యున్నది.

గూడూరు - నెల్లూరుజిల్లా.




నెల్లూరు పారిశ్రామిక ప్రగతిపథంలో మరొక పతాకం

నేడే ప్రారంభం : మీ ప్యాకింగ్ సమస్యలను పరిష్కరించగల

మంజు ఇండస్ట్రియల్ వర్క్స్

ఇండస్ట్రియల్ ఎస్టేట్ - దర్గామిట్ట - నెల్లూరు

అన్నిసైజులలో టిన్నులు కంటెయినర్లు స్ప్రేపెయింట్స్‌తో సహా వుత్పత్తి చేయబడును


నేడే కేంద్రమంత్రి కె. వి. రఘునాథరెడ్డి ప్రారంభోత్సవం చేయుదురు, రాష్ట్రమంత్రి ఆనం సంజీవరెడ్డి అధ్యక్షతవహింతురు.

ఇట్లు,

ఫోను : ఫ్యాక్టరీ : 165.

—పి. వేణుగోపాలరెడ్డి (కనుపర్తిపాడు) & పార్టనర్


Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170. Thipparajuvari Street, Nellore, (A. P.)